

రామడుగు: గోపాల్‌రావుపేటలో గీత కార్మికుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గంగాధర: కొండన్నపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చొప్పదండి: వెదురుగట్టలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఊరూరా.. ఉత్సాహంగా

- చొప్పదండి నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం
- పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి



గంగాధర: బూరుగుపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి (రామడుగు), నవంబర్ 14: మండలంలోని వెలిచాల, వెదిర, రుద్రారం, గోపాల్‌రావుపేట గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా మంగళవారం పార్టీ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, యూత్ మండలాధ్యక్షుడు ఆరెపల్లి ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మీస లచ్చయ్య, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు చిమ్మల మహేశ్, వార్డు సభ్యులు వంగ వెంకటరమణ, దైవాల రమణ, కళ్లెపల్లి కుమార్, రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చొప్పదండి, నవంబర్ 14: చొప్పదండి ఎమ్మెల్యేగా సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మండల ప్రజాప్రతినిధులు కోరారు. మండలంలోని వెదురుగట్ట, ఆర్నకొండ, కొలిమికుంట గ్రామాల్లో మంగళవారం వారు బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, ఎంపీపీ చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య-వినయ్, సింగిల్‌విండో చైర్మన్లు వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, సర్పంచులు దామెర విద్యాసాగర్‌రెడ్డి, గుడిపాటి సుచరిత, పెద్ది శంకర్, తాళ్లపల్లి సుజాత- శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణహరి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మారం యువరాజు, మల్లేశ్, రవితేజ, రాపెల్లి ఐలయ్య, శ్రీనివాస్, మణిశంకర్ రెడ్డి, యశోద రాజయ్య, చోటు తదితరులు పాల్గొన్నారు.

### సుంకె రవిశంకర్ ను గెలిపించండి

కొడిమ్యాల, నవంబర్ 14: నాచుపల్లి గ్రామంలో చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీమణి దీవెన, ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యేగా సుంకె రవిశంకర్‌ను రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కొడిమ్యాల మండలకేంద్రంతో పాటు, పూడూర్, శ్రీరాములపల్లి, తుర్కాశీనగర్, కోనాపూర్, నల్లగొండ, తిప్పాయిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశం గౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### మల్యాల మండలంలో..

మల్యాల, నవంబర్ 14: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటువేసి మరోసారి రవిశంకర్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్‌రావు, జడ్పీ కోఆప్షన్ మెంబర్ సుభాన్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, ఆర్‌బీఎస్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, సహకార సంఘాల అధ్యక్షులు ముత్యాల రాంలింగారెడ్డి, అయిల్నేని సాగర్‌రావు, బోయినపల్లి మధుసూదన్‌రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసం శివకుమార్, సర్పంచులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

### గంగాధర మండలంలో..

గంగాధర, నవంబర్ 14: మండలంలోని బూరుగుపల్లి, సర్వారెడ్డిపల్లి, కురిక్యాల, నాగిరెడ్డిపూర్, కొండన్నపల్లి, హిమ్మత్‌నగర్, కోట్లనర్సింహులపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇక్కడ గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, సర్పంచులు రేండ్ల జమున-శ్రీనివాస్, చిలుముల మంజుల-రమేశ్, నాయకులు దూలం శంకర్‌గౌడ్, సిరిమల్ల చంద్రమోహన్, నిమ్మనవేణి ప్రభాకర్, బండారి శ్రీనివాస్, పంజాల ఆంజనేయులు, రేగుల తిరుపతి, గంగాధర సంపత్, ఇరుగురాల రవి, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




రామడుగు: వెలిచాలలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు




కొడిమ్యాల: నాచుపల్లి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి దీవెన, ఎంపీపీ, జడ్పీటీసీ, నాయకులు



కొడిమ్యాల: ఓటు అభ్యర్థిస్తున్న రాజనర్సింగరావు, కృష్ణారావు



మల్యాల: ముత్యంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



గంగాధర: కోట్లనర్సింహులపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గంగాధర: హిమ్మత్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చొప్పదండి: ఆర్నకొండ గ్రామంలో..

# పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

గంగాధర, నవంబర్ 14: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని సర్వారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ కరబూజ వెంకటేశం మంగళవారం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా, గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ, తాను నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు రాచమల్ల రవి, గంగాధర సంపత్, వడ్లూరి ఆదిమల్లు పాల్గొన్నారు.

చొప్పదండి (రామడుగు), నవంబర్14: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. రామడుగు మండలం వన్నారం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు వరాల అనిల్, కాంగ్రెస్ నాయకులు 20 మంది, కుర్మపల్లి గ్రామానికి చెందిన 20 మంది, తిర్మలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ, రజక సంఘం నాయకులు 50 మంది ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ సంఘం నాయకులు బీఆర్ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా తాపీ మేస్త్రీ సంఘం సభ్యులకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు, సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణా రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కృష్ణారెడ్డి, వివేకానంద, సర్పంచ్ లక్ష్మి-రాయమల్లు, నాయకులు పుడూరు మల్లేశం, బత్తిని శ్రీనివాస్, కొత్తూరి నారాయణ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



చొప్పదండి: వరాల అనిల్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్